RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక : 57 | గురువారం 11. 6. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## యుద్ధం పేరు చెప్పి ధరలు పెంచడం సరికాదు



- ఎమ్మెల్యే కూనంనేని
- ఇతర దేశాల్లో యుద్ధాలు జరుగుతున్నాయనే పేరుతో భారతదేశంలో ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కుట్ర



# బంగారం ధర కంటే రంగారెడ్డిలో భూముల ధరలే ఎక్కువ

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికి
- 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేస్తాం
- వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తాం
- వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తాం



హైదరాబాద్: ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాల యాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. "హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



## జూన్ 15 నుంచి 'స్వచ్ఛ పాఠశాల'.

- పిలుపునిచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్!
- రేపటి తరాన్ని గొప్ప విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్ష
- ప్రధాని మోడీ 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

## తెలంగాణలో ఇక 'నో ఫ్రెండ్లీ పోలీసింగ్'.

- రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కీలక ప్రకటన
- నేరగాళ్ల పట్ల ఉక్కుపాదం మోపుతామని స్పష్టం

పెరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలన, పోలీస్ విభాగాల పునర్వ్యవస్థీకరణపై కీలక

- సుమారు 1700 మంది సిబ్బందిని ప్రస్తుతం అత్యవసరంగా మారిన కొత్త విభాగాలైన సైబర్ క్రైమ్, నార్కోటిక్స్ వంటి విభాగాలకు బదిలీ





## సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ.200 కోట్లు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల పరిస్థితి ఏమైందో అందరూ గమనించారు.

## 'పెద్ది' టికెట్ ధరల పెంపు..

- తెలంగాణ హోంశాఖ ముఖ్య కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ పిటిషన్
- 10 రోజులపాటు టికెట్ ధరలు
- పెంచుకునేలా ఈ నెల 2న హోంశాఖ ఉత్తర్వులు
- హోంశాఖ నుంచి వివరాలు సేకరించడానికి సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు విన్నపం

## రేవంత్ రెడ్డి పాలనలో శాంతిభద్రతలు గాడి తప్పాయి

- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత, మాజీ ఎమ్మెల్సీ కవిత
- ఈ మేరకు ఎక్స్ పోస్టులో ఆమె విమర్శలు
- మారుమూల ప్రాంతాల్లో మహిళలు, బాలికల భద్రతపై ఆందోళన వ్యక్తం
- పోలీసులు వేగంగా దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్
- మల్కాజిగిరిలో భార్యను తుపాకీతో భర్త కాల్చి చంపడం అత్యంత దారుణం



## సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదు: పవన్ కల్యాణ్

- 'విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది
- నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది.



## చరిత్రాత్మక మైలురాయిని అధిగమించిన మోదీ

- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు
- 140 కోట్ల మంది భారతీయుల విశ్వాసం, ఆకాంక్షలకు ప్రతీక
- 399 రోజులు.. భారతీయ చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిన చరిత్రాత్మక రోజు
- ఆర్టికల్ 370 రద్దు, బలమైన జాతీయ భద్రతా విధానం, నక్సలిజం క్షీణత,



## మాయ మాటలు కాదు.. ఉద్యోగాలు కావాలి

### నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడొద్దు: ప్రభుత్వంపై మోహన్‌రావు పటేల్ విమర్శ

**నిర్మల్ - భైంసా: జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు,ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటేల్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేయడం సరికాదని ఆయన విమర్శించారు.నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పడం కాకుండా,ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి అర్హులైన యువతకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి, నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని మోహన్‌రావు పటేల్ సూచించారు. యువత భవిష్యత్తును రాజకీయ ప్రయోజనాల కోసం బలిచేయకుండా ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి యువశక్తే ప్రధాన బలమని,వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని మోహన్‌రావు పటేల్ కోరారు. “హామీలు కాదు ఉద్యోగాలే యువతకు కావాలి నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దు” అని ఆయన స్పష్టం చేశారు.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విరుద్ధం

**మందమర్రి, జూన్ 10: (తెలంగాణ వాణి విలేకరి)**



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై జరిగిన ప్రత్యక్ష దాడి అని ఇది ప్రజా స్వామ్య విరుద్ధమని యువజన కాంగ్రెస్ నాయకుడు మహంతి అర్జున్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ, దేశంలో ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యలకు పాల్పడు తోందని విమర్శించారు. గతంలో ఓటర్ల జాబితాల్లో అక్రమ మార్పులు, ప్రతి పక్ష ఓట్ల తొలగింపులు వంటి చర్యలకు పాల్పడిన బీజేపీ ప్రభుత్వం, ఇప్పు డు ప్రతిపక్ష అభ్యర్థులను ఎన్నికల బరిలోనే నిలవ నీయకుండా చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే చర్య అని అన్నారు.మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ కేవలం ఒక వ్యక్తికి జరిగిన అన్యాయం మాత్రమే కాదని, దేశ రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను అవమానపరిచే చర్యగా అభివర్ణించారు. ప్రజా స్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ఇటువంటి నియంతృత్వ ధోరణుల ను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోదని స్పష్టం చేశారు. చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నాయకత్వంలో మంద మర్రి అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపామని అయన అన్నారు.

## ప్రజా పాలన సభలో సమస్యలపై వినతిపత్రం



**ఎల్లారెడ్డి, జూన్ 10 (తెలంగాణ వాణి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన 10వ వార్డు సభలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.అంగన్‌వాడీ పోస్టుల కేటాయింపు, చేపల మార్కెట్ వద్ద చెత్త కుండీలు, వీధి దీపాల ఏర్పాటు, అమృత్ 2.0 ద్వారా తాగునీటి సౌకర్యం, కుక్కలు-కోతులు-పందుల బెడద నివారణ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు వార్డులో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

## ఘనంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు



**మందమర్రి జూన్ 10 (తెలంగాణ వాణి విలేకరి )**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, మందమర్రి పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ ల ఆధ్వర్యంలో మార్కెట్ చౌరస్తాలో బుధవారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న కృషిని కొనియాడారు. బీసీలకు స్వంత మీడియా అవసరమనే లక్ష్యంతో హైదరాబాద్‌లో జె ఎస్ పి మీడియా పేరుతో కొత్త ఛానల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఆయన నాయకత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో బేర వేణుగోపాల్, రాయబారపు కిరణ్, మడ్డి వేణుగోపాల్ గౌడ్, ఎండి. ఖలీం, సత్యనారాయణ, మధుకర్, మొగిలి, చీర్ల విక్రమ్ పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు సన్మానం

**సంగారెడ్డి: నారాయణఖేడ్ జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**




నారాయణఖేడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మొదటి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ ల చేతుల మీదుగా విద్యార్థులకు శాలువా కప్పి ప్రతిభ కు పట్టాభిషేకం పేరుతో సర్టిఫికెట్లను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు మరిన్ని మంచి అవకాశాలు కల్పించేందుకు త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో మరోసారి భారీ జాబ్ మేళాను నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ అలీ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా పోలీసింగ్ ఉండాలి - డీజీపీ సి.వి. ఆనంద్

- నార్కోటిక్స్, మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి.
- ట్రాఫిక్ సమస్యల నివారణ, సీసీటీఎన్ఎస్ నవీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆదిలాబాద్ పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి




**ఆదిలాబాద్, జూన్ : 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ పనితీరు, ఆస్తి సంబంధిత నేరాలు, నేరాల నివారణ చర్యలు, సైబర్ నేరాల నియంత్రణ, పెట్రోలింగ్ వ్యవస్థ, రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భవిష్యత్తు తరాలను రక్షించేందుకు పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు, యువతలో అవగాహన పెంచేందుకు యాంటీ నార్కోటిక్స్ అండ్ సేఫ్టీ క్లబ్‌లను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో గంజాయి సాగు మరియు నిల్వలను గుర్తించేందుకు డ్రోన్లను వినియోగించాలని, నార్కోటిక్ జాగిలాలతో తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాల నియంత్రణకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సైబర్ మోసాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు వ్యవస్థ 24 గంటలు అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యవస్థ అని పేర్కొన్న డీజీపీ, ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ఎలాంటి ఇతర కార్యక్రమాలు నిర్వహించకుండా అధికారులు తమ కార్యాలయాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆ సమయంలో ప్రజలు మరియు పోలీసు సిబ్బంది వినతులు, సమస్యలను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా నేరాల ఛేదనలో పోలీసు జాగిలాల సేవలను సమర్థవంతంగా వినియో గించాలని, నిందితుల గుర్తింపు మరియు కీలక ఆధారాల సేకరణలో వాటి పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లలో సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ మరియు సిస్టంస్ ) వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నేరాల దర్యాప్తు, నేరస్తుల గుర్తింపు, సమాచార సేకరణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. అన్ని బందోబస్తు విధుల్లో లాఠీలను తప్పనిసరిగా వినియోగించాలని, విధుల నిర్వహణలో అప్రమత్తత, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. పోలీసు వ్యవస్థకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా నిజాయితీతో విధులు నిర్వహించాలని, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.పత్రికా సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసుల పనితీరును అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ, సీఐడీ, ఏసీబీ డీజీ చారు సిన్హా , నార్కోటిక్స్ ఇన్‌చార్జ్ సందీప్ శాండిల్య, మల్టీజోన్-1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ , అదనపు ఎస్పీ (అడ్మిన్) పి. మౌనిక , ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, పట్టణ సీఐ బి. సునీల్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, ఎస్‌హెచ్‌వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాలి

- డీజీపీ సి.వి. ఆనంద్
- తోషం గ్రామసభలో పాల్గొన్న రాష్ట్ర డీజీపీ

**యువత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాలి**



**ఆదిలాబాద్, జూన్ : 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో డీజీపీ సి.వి. ఆనంద్ పాల్గొన్నారు.గ్రామసభ ప్రారంభానికి ముందు ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం గ్రామ పెద్దలు, గ్రామస్తులు డీజీపీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుస్సాడి కళాకారులు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో అతిథులను ఆహ్వానిస్తూ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆదివాసీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువత గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. యువత విద్య, క్రీడలు, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా 30 మంది ఆటో డ్రైవర్లకు ప్రమాద సమయంలో ఉపయోగపడే ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేశారు. ప్రమాదాల సమయంలో రక్తస్రావాన్ని నియంత్రించి ప్రాణాలను కాపాడడంలో ఈ కిట్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అదేవిధంగా తోషం, తోషం తాండా, రాగాపూర్, బోర్రమద్ది, పూనగూడ, తోయిగూడ గ్రామాలకు చెందిన ఆదివాసి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షిస్తూ ఐదు వాలీబాల్ కిట్లను అందజేశారు.గ్రామసభలో పాల్గొన్న సుమారు 200 మంది ప్రజలకు హెల్మెట్లను పంపిణీ చేసి, హెల్మెట్ ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. అలాగే కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. రోడ్డు భద్రతపై కుటుంబ సభ్యుల్లో అవగాహన కల్పించడంలో మహిళల పాత్ర కీలకమని, వాహనాలు నడిపే వారు హెల్మెట్లు ధరించేలా ప్రోత్సహించాలని సూచించారు. యువతలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనే సదుద్దేశంతో నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో పాల్గొన్న 75 మంది యువతకు లర్నింగ్ లైసెన్సులను అందజేశారు. ప్రతి వాహనదారుడు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే గతంలో లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్-1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ , అదనపు ఎస్పీ (అడ్మిన్) పి. మౌనిక , ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మందమర్రిలో జర్మన్ శిక్షణా కేంద్రం ప్రారంభించిన:మంత్రి వివేక్

**మందమర్రి, జూన్ 10:**



తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను విస్తరించాలనే లక్ష్యంతో మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో బుధవా రం ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి.వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), ఉపాధి, శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకా శాలను అందిపుచ్చు కోవాలంటే విదేశీ భాషలపై పట్టు సాధించడం అత్యంత అవసరమని అన్నారు. ముఖ్యంగా జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో నైపుణ్యం కలిగిన యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ యువత అవకాశాలను సద్విని యోగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. “టామ్ కామ్” ద్వారా భాషా శిక్షణతో పాటు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వం, విదేశీ ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్ల డించారు.జర్మన్ భాషా శిక్షణ కేంద్రం యువతకు ప్రపంచ స్థాయి అవకాశాల ద్వారాలు తెరుస్తుందని, విదేశీ ఉపాధి సాధనలో ఇది కీలక వేదికగా నిలు స్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ యువత ప్రతిభ, సామ ర్థ్యాలపై పూర్తి నమ్మకం ఉందని పేర్కొంటూ, ఈ శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర యువత కు ఉపాధి, నైపుణ్యాభి వృద్ధి రంగాల్లో మరింత ప్రోత్సాహాన్ని అందించడం లో ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిఎం రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తహసిల్దార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ ను కలిసిన నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా డా.పి.సాధన

**ఆదిలాబాద్, జూన్ : 10 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా డా.పి.సాధన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, వైద్య శాఖ కార్యకలాపాలు, రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా తన వంతు కృషి చేస్తూ, సమర్థవంతంగా విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా.జైసింగ్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి మనోహర్, డా.నరేందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



**నిర్మల్, జూన్:10(తెలంగాణ వాణి ప్రతినిధి)**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్, మజార్, హైదర్, మహేష్ రెడ్డి, రమేష్, సుశీల్ కుమార్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, జూన్:10(తెలంగాణ వాణి ప్రతినిధి)**



జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఈ కార్డుల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది తీవ్రమైన అంశమని పేర్కొంటూ, ప్రభుత్వం ఉచితంగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్‌వో)కి లేదా నేరుగా తమకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## దుబ్బతండా కు రోడ్డు మంజూరు కొరకు మంత్రి కి వినతి పత్రం.

**అక్కన్నపేట జూన్ 10 (తెలంగాణ వాణి ఆర్ సి)**



అక్కన్నపేట మండలం దుబ్బతండ గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, మంత్రి వీరాభిమాని గుగులోత్ రవీందర్ నాయక్ తెలిపారు. అక్కన్నపేట మండలం మల్చెరువు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బతండా వాసులు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని హుస్నాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు రవీందర్ నాయక్ తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తండాల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పర్చాలని కోరినట్లు పేర్కొన్నారు.

## వర్షాకాలం వరదలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి:

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**నిర్మల్, జూన్:10(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ పట్టణంలో వర్షాకాలం భారీ వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో గతంలో వర్షాలు కురిసి నీటిమయమైన శివాజీ చౌక్ మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్ పేట్, సిద్దాపూర్ వాగు ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో పట్టణంలో ఎక్కడ కూడా రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండరాదని పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు వర్షాకాలం పూర్తయ్యేం తవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పట్టణ ప్రజలకు వరద నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. డ్రైనేజీలు, నాళాలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పూడికలు తీసివేస్తూ నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు సన్మానం



**సంగారెడ్డి: నారాయణఖేడ్ జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నారాయణఖేడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో మొదటి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ ల చేతుల మీదుగా విద్యార్థులకు శాలువా కప్పి ప్రతిభ కు పట్టాభిషేకం పేరుతో సర్టిఫికెట్లను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు మరిన్ని మంచి అవకాశాలు కల్పించేందుకు త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో మరోసారి భారీ జాబ్ మేళాను నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, యువత ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శెట్కర్, నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ అలీ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిగూడెం గ్రామంలో లో సంపూర్ణ మద్యపాన నిషేధం.

- ఏకగ్రీవంగా గ్రామ సభలో తీర్మానం.
- నిభందనలు అతిక్రమిస్తే జరిమానా
- సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి



**డిండి జూన్ 10( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని శాంతిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామ సభ గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి( డిండి మండలం సర్పంచి ఫోరం అధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామంలో పూర్తి స్థాయిలో సంపూర్ణ మద్యపాన నిషేదానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాప్ లతోపాటు నాటుసారా, గూడంబా తయారీకి స్వస్తి పలకాలని నిర్ణంచారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామ ప్రజల నిర్ణయం మేరకు తీర్మానించడంతో గ్రామంలో ఎవరు మద్యం అమ్మినా 10,000/-జరిమానా విధించునున్నట్లు తీర్మానించారు. ఈ మేరకు ఈనెల 15 నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం శాంతిగూడెం గ్రామంలో అమలుకానుంది. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి వేణు,ఉప సర్పంచ్ వెంకటరమణమ్మ పిచ్చయ్య,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,ఆయా శాఖల గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం

**చౌటుప్పల్, జూన్ 10 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో రీక్కల సత్తిరెడ్డి గార్డెన్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం రాష్ట అధ్యక్షుడు లక్కం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజమానుల సమస్యల మీద మరియు రానున్న కాలంలో బస్సుల యొక్క రీప్లేస్మెంట్ ఏ విధంగా సాధించుకోవాలి అనే అంశం మీద విస్తృత స్థాయి చర్చ జరిగినది. అలాగే రాష్ట్ర కార్యవర్గ కాలపరిమితి ముగిసినందువలన ఇదే కార్యవర్గము యొక్క కాల పరిమితి సభ్యుల ఆమోదంతో పొడిగించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి అద్దె బస్సుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్లూరి మంత్రి కాగానే వాస్తవాలు విస్మరిస్తున్నారు.

- నేనెప్పుడూ వాస్తవాలనే మాట్లాడుతా
- మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

**జగిత్యాల: జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి కాగానే వాస్తవాలు విస్మరిస్తున్నారని, నేనెప్పుడూ వాస్తవాలనే మాట్లాడుతానని, మంత్రి కాగానే సమస్యలు అన్ని కనుమరుగైపోతాయా అని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మున్నాతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధర్మపురి నియోజకవర్గంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సమావేశంలో రైతులు ఏ విధంగా దగా చేయబడుతున్నారో, ఇసుక అక్రమ రవాణా పై చర్చించినట్లు తెలిపారు. జీవన్ రెడ్డి కండువా మార్చగానే కాంగ్రెస్ లో అవినీతి కనపడుతుందా అని మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతున్నారని, నేనెప్పుడూ వాస్తవాలు మాట్లాడతానని అన్నారు. రైతుల దోపిడి కనపడడం లేద అని, లక్ష్మణ కుమార్ మంత్రి కాగానే రైతులు ను విస్మరిస్తే ఎలా అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ధర్మపురి తహసిల్దార్ 3 వేల ఇసుక డంప్ సీజ్ చేశారని,సుమారు 30 లక్షల విలువైన ఇసుక ఏమైందని జీవన్ రెడ్డి అన్నారు. వాస్తవాలను ఎవరు వక్రీకరిస్తున్నారని, ఇసుక దోపిడీ..30 లక్షలు ఎటు పోయాయని మంత్రి జవాబు చెప్పాలన్నారు. ట్రాక్ షీట్ ఎక్కడి నుండి వస్తుందో మంత్రికి తెలుసా అని జీవన్ రెడ్డి తెలిపారు. ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలు రశీదులు ఇవ్వడం లేదని, విక్రయించిన ధాన్యం 544 బ్యాగులు 218 క్వింటాలు తూకం వేశారని, తనకు ట్రక్ షీట్ 190 క్వింటాళ్ల కు ఇచ్చారన్నారు. ఐదు కిలోల చొప్పున 28 క్వింటాలు కోత విధించారన్నారు. మరో రైతుకు ధర్మకాంటా



ప్రకారం 271 క్వింటాళ్ల రావాల్సి ఉండగా, ట్రక్ షీట్ 250 క్వింటాలకు ఇచ్చారన్నారు. ధర్మ కాంటా ట్రాక్ షీట్ మధ్య ఎందుకు వ్యత్యాసం వస్తుందని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మిల్లర్ల దోపిడికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలన్నారు. ఆధారాలు చూపిస్తే రాజీనామా చేస్తా అని లక్ష్మణ కుమార్ అంటున్నారని..రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, రెండేళ్లు మీరే మంత్రిగా ఉండండి..మీరు రాజీనామా చేయాలని కోరుకోవడం లేదన్నారు. మరో రెండేళ్లు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని, నిష్పక్షపాతంగా రైతుల పక్షాన పాలన సాగిస్తే చాలని మంత్రికి జీవన్ రెడ్డి హితబోధ చేశారు. మూడు కిలోలు కోత విధించారని చెప్పిన కానీ ఐదు కిలోలు అదనపు తూకం వేశారు. తూకం వేసేటప్పటికీ 17 శాతం ఉండాల్సి ఉండగా,10 శాతానికి పడిపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్టు అధికారులు చెబుతు న్నారని, రైతులు క్వింటాల్ కు పది కిలోల చొప్పున 250 నష్టపోతు న్నారన్నారు. జగిత్యాల లో 125 కోట్ల దోపిడి జరిగిందని, ఈ దోపిడి మిల్లర్ల కే పరిమితం అయిందా, అధికారాలకు వాటా ఉందా, నాయకులకు కూడా ఉందా చెప్పాలన్నారు. ధాన్యం సేకరణలో రాష్ట్రంలో సుమారు 2000 కోట్ల మిల్లర్ల దోపిడీ జరిగిందని, రైతు దగా రుజువు చేస్తున్నానట్లు జీవన్ రెడ్డి తెలిపారు. 3 వేల ఇసుక డంప్ లు సుమారు 30 లక్షల ఇసుక ఆధారాలు ఇస్తున్న, మంత్రి లక్ష్మణ కుమార్ ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. విచారణ చేపట్టాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. 30 లక్షలు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయని జీవన్ రెడ్డి మంత్రి ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్ ధర్మపురి ఇసుక డంప్ విచారణ చేపట్టాలన్నారు. రైతు సంక్షేమం కోసం పాటుపడే వారైతే ధర్మ కాంటా తూకం ప్రకారంగా రైతులకు డబ్బులు చెల్లించాలి అని బీ ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. కేసీఆర్ పదివేలు రైతు బంధు ఇస్తే రేవంత్ రెడ్డి పదిహేను వేలు ఇస్తామని చెప్పి మూడు పంటలకు రైతు భరోసా ఎగ్గొట్టారని జీవన్ రెడ్డి దుయ్యబట్టారు. గత ప్రభుత్వం కన్న మెరుగైన పాలన ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, గత ప్రభుత్వంతో పోల్చుకోవడం ఏంటని, రెండున్నరేళ్లు గడుస్తున్న కాళేశ్వరంలో కుంగిన పిల్లర్లు కూడా మరమ్మతు చేయలేదని విమర్శలు గుప్పించారు. హిట్లర్ గతి ఏమైందో అందరికీ తెలుసు..రేవంత్ రెడ్డి హిట్లర్ ను ఆదర్శం గా తీసుకొని మాట్లాడుతున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నోటోరియస్ క్రిమినల్ హిట్లర్..రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో ఉండి ప్రజాస్వామ్యంలో ఎవరైనా హిట్లర్ ను ఆదర్శంగా తీసుకుంటారా అని, మీనాక్షి నటరాజన్ చేయని తప్పుకు టార్గెట్ చేస్తున్నారని వాస్తవాలు వెలికి వస్తాయన్నారు. ఇసుక దోపిడీ, మిల్లర్ల దోపిడీ సాక్ష్యాలతో బయట పెడుతున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలిక్కిపడుతున్నారని లక్ష్మణ కుమార్ ను నిలదీశారు. కేవలం కెసిఆర్ ను ఆడిపోసుకోవడంతోనే కాలం గడుపుతారా, రేవంత్ రెడ్డి ఇకనైనా పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణ మాఫీ పూర్తిగా చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలవాలని రైతు బీమా పేరిట ఐదు లక్షలు ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి రైతు బీమా కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, కుటుంబం యూనిట్ గా ఇచ్చే బీమా పై ఇంకా స్పష్టత లేదన్నారు. సమావేశంలో కౌన్సిలర్ దేవేందర్ నాయక్, శివకేసరి బాబు, మున్న బాయ్, మహిపాల్ రెడ్డి, కల్లేపల్లి దుర్గయ్య, పుప్పాల అశోక్, రాధా కిషన్ రావు, నేహాల్, మాజీ ఎంపీ పి మాసర్తి రమేష్, సర్పంచ్ శీలం సురేందర్, పల్లె లక్ష్మీ రవి, పొనిశెట్టి మహేష్, సుమన్ రావు,అల్లాల ఆనంద్ రావు, గుండా మధు, హరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదు..

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించొద్దు
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- 48 నుంచి 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ
- హమాలీల, గన్నీ బ్యాగుల కొరత ఉన్నప్పటికీ రికార్డు స్థాయిలో కొనుగోళ్లు పూర్తి
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి ధాన్యం కొనుగోళ్లపై మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల: జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో ఎక్కడా ధాన్యం కోతలు జరగలేదని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు చేపడుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రబీ 2025-26 సీజన్‌లో జిల్లాలో 5.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 5.12 లక్షల మెట్రిక్




టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 436 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ధాన్యంలో కోతలు జరుగుతున్నాయని, కొనుగోళ్లు సక్రమంగా లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. ఈ ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని అన్నారు. మిల్లర్ల వద్ద స్థల సమస్యలు ఎదురైన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు జిల్లాను సందర్శించారని, మిల్లర్లు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించామని చెప్పారు. మొత్తం 81,954 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే రూ.1,075 కోట్లు విడుదల చేశామని, దాదాపు 90 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని తెలిపారు. రైతుల ఖాతాల్లో 48 నుంచి 72 గంటల్లోనే నగదు జమ అవుతోందని పేర్కొన్నారు. హమాలీల కొరత, గన్నీ బ్యాగుల కొరత వంటి అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ జిల్లాలో రికార్డు స్థాయిలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరి, 47 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు నిర్వహించగలిగామని మంత్రి వెల్లడించారు. మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ధాన్యంలో 10 కిలోల కోత విధించారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మంత్రి పేర్కొన్నారు. ఆయనకు సంబంధించిన ట్రక్ షీట్‌ను మీడియా ముందు ఉంచుతున్నామని, మొత్తం 190 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి పూర్తి చెల్లింపులు కూడా చేసినట్లు స్పష్టం చేశారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం మరొకటి లేదని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోళ్లతో పాటు ఇతర పంటల కొనుగోళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి, మొక్కజొన్న దిగుబడులు మార్కెట్‌కు వచ్చాయని తెలిపారు. జిల్లాలో సుమారు ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.1,100 కోట్లకు పైగా జమ చేసినట్లు చెప్పారు. ఈ సీజన్‌లో సుమారు 47 వేల టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటించగా, తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి అన్ని పంటలను కొనుగోలు చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు జరగలేదని, తెలంగాణలో మాత్రం ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో భారీ స్థాయిలో కొనుగోళ్లు నిర్వహించామని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం పట్ల రైతులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా

- సంపద కార్పొరేట్‌లకు... భారాలు ప్రజలకు -- ఇదే మోడీ ఆర్థిక విధానం
- ధరల దోపిడీ ప్రజలపై మోపిన భారాన్ని వెంటనే తగ్గించాలి

**మేడ్చల్ జిల్లా(తెలంగాణ వాణి) జూన్ 10:**
దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్--డీజిల్, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, విద్యా--వైద్య ఖర్చులు నిరంతరం పెరుగుతూ సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తీవ్రంగా ఖండిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ ప్రజల జీవన వ్యయం ఎంతో పెరిగిందని 2014లో సుమారు ?410 ఉన్న గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ ధర ప్రస్తుతం ?1150 దాటిందన్నారు అంటే 100 శాతానికి పైగా పెరుగుదల అయిందన్నారు. పెట్రోల్ ధరలు లీటర్‌కు ?70 నుండి ?125కు చేరుకున్నాయని, డీజిల్ ధరలు కూడా భారీగా పెరిగాయన్నారు. వంటనూనె ధరలు కొన్నేళ్లలో లీటర్‌కు ?90--100 నుండి ?170--200 వరకు పెరిగాయని, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాలు, గుడ్లు, బియ్యం ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో ఒక మధ్యతరగతి కుటుంబం నెలవారీ ఖర్చు గత దశాబ్దంలో దాదాపు రెట్టింపు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో “అచ్చే దిన్”, “అభివృద్ధి” పేరుతో గొప్పలు చెప్పిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేడు ధరల పెరుగుదలపై ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి



చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలకు ప్రజలకు సబ్సిడీలు ఇవ్వడం భారంగా ఎందుకు కనిపిస్తోందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే, మార్కెట్లో మాత్రం అధిక ధరలకు ఎవరు బాధ్యులు అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాలు కనీసం ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంటే ప్రభుత్వాలు ఎవరికి పాలన చేస్తున్నాయని, దేశ సంపద కొద్దిమందికే -- కష్టాలు కోట్లాది ప్రజలకా అని వారు ఏద్దేవా చేశారు. ఒకవైపు కొద్దిమంది కార్పొరేట్ సంస్థల సంపద లక్షల కోట్ల రూపాయల మేర పెరుగుతుంటే, మరోవైపు సాధారణ కుటుంబాలు నెలాఖరు ఖర్చులు తీర్చలేని పరిస్థితికి చేరుకున్నాయన్నారు . ఇది ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితమేనని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు పట్టించుకోకుండా ప్రచార ఆర్భాటాలకు, కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సీపీఐ హెచ్చరిస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని పెట్రోల్ డీజిల్ ఎల్పిజి గ్యాస్ ధరలను తగ్గించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రైతులకు గిట్టుబాటు ధరలు వినియోగదారులకు సరసమైన ధరలు అందించాలని విద్య వైద్యం విద్యుత్ రవాణా రంగాలలో ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని నిల్వదారులు కృత్రిమ కొరత



సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిపిఐ కార్యవర్గం జిల్లా డి ఆర్ ఓ మాలతీకి వినతిపత్రం అందజేశారు. ఈ రోజు నిర్వహించిన ధర్నాలో ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సిపిఐ నాయకులు కార్యకర్తలు మహిళలు యువజనులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధరల పెరుగుదలపై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి డీజీ. సాయిలు గౌడ్ తోటపల్లి శంకర్ హరినాథ్ రావు కె. స్వామి టి. సత్య ప్రసాద్ రచ్చ కిషన్ నిమ్మల నర్సింహా యాదయ్య గౌడ్ కృష్ణ లక్ష్మీ ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్ మండల కార్యదర్శులు దర్శనం యాదగిరి స్వామి పి.శ్రీనివాస్ బాబు నాగరాజు నరేంద్ర ప్రసాద్ ఈశ్వర్ రాములు గౌడ్ ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల వెంకటాచారి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి గిరిజన సమాఖ్య స్వరూప జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహా రెడ్డి మాధవి రాంనారాయణ నర్సింహ బషీర్ అన్వార్ మహేష్ సదానంద్ నర్సింహారెడ్డి జంగయ్య అశోక్ వెంకటేష్ లతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకే గొనె సంచుల చిన్న సన్న కారు రైతులకు గోనె సంచులేవి?

మాజీ ఎమ్మెల్యే మహరెడీ భూపాల్ రెడీ,



**సంగారెడ్డి,కంగ్టి,జూన్ 10,( తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ జొన్నల కొనుగోలు కేంద్రని బుధవారం సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ జొన్నల కొనుగోలు కేంద్రం ఆలస్యంగా ప్రారంభించడమే రైతుల పాలిట పక్షపాత వైఖరి తేటతెల్లమ్ అయింది అని అన్నారు.గత ప్రభుత్వం నిర్మించిన గోదాముల్లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని లేపన్నటువంటి అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు అని అన్నారు.జొన్నల పొనుగోలు కేంద్రం ప్రారంభించడానికి చిత్తశుద్ధి లేని మీరు, భారత రాష్ట్ర సమితి ధర్నాకు పిలుపునివ్వడంతో హుటా హుటిన జొన్నల కాంటాను ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైతులకు ఇచ్చే రైతుబంధు బకాయిలను రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేని ప్రభుత్వం ప్రభుత్వ నాయకులు అని అన్నారు. ఇప్పటికైనా నిజంగా దమ్ము ధైర్యం,ఉన్న మనిషి వైతే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచి ప్రజలకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు కష్టపడుతున్న అంతగా స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి కష్టపడడం లేదని విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే షోపుటప్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని హేదేవా చేశారు.ఈ కార్యక్రమంలో తడ్కల్ పరిసర గ్రామాల భారత రాష్ట్ర సమితి నాయకులు మాణిక్ రెడ్డి,అంబాజీరావు,దర్జీ రమేష్,సాయ గౌడ్, దత్తు రావు,బసవరాజ్, శ్యామ్ నాయక్, సందీప్ పాటిల్, సాయిలు,మారుతి, జ్ఞానేశ్వర్,నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సెన్సార్ బోర్డు సభ్యురాలిగా గీతం అధ్యాపకురాలు

**సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, హైదరాబాద్ రీజియన్ లో నియామకం**

**పటాన్ చెరు, జూన్ 10, (తెలంగాణ వాణి రిపోర్టర్):**



హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ను, భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీ.బీ.ఎఫ్.సీ), హైదరాబాదు రీజియన్ సలహా మండలి సభ్యురాలిగా నియమించింది. సీ.బీ.ఎఫ్.సీ., హైదరాబాదు ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలికర్ జారీచేసిన అధికారిక ప్రకటన ప్రకారం, డాక్టర్ మైథిలి మూడేళ్ల కాలానికి లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, ఏది ముందు అయితే అది, సలహా మండలిలో సేవలందిస్తారు. డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ఒక ప్రఖ్యాత ప్రదర్శన కళాకారిణి, విద్యావేత్త, పరిశోధకురాలు. ఆమె రెండు దశాబ్దాలకు పైగా భారతీయ శాస్త్రీయ నృత్యానికి, ముఖ్యంగా మోహినియాట్టానికి అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్), దూరదర్శన్- రెండింటిలోనూ ప్యానెల్ సభ్యురాలిగా ఉన్న ఆమె, తన కళా నైపుణ్యానికి, పాండిత్యపరమైన కృషికి విస్తృత గుర్తింపు పొందారు. ఆమె విశిష్టమైన వృత్తి జీవితంలో అనేక ప్రశంసలు పొందిన ఏకపాత్రాభినయ నాటకాలు, నృత్య చిత్రాలు, 'ప్రేమ్ రాక్స్ రస; పూతప్పాట్టు, దుశాల' వంటి ప్రముఖ నాటకాలలో ప్రధాన పాత్రలు ఉన్నాయి. ప్రదర్శన కళల రంగానికి ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆమెను ప్రతిష్టాత్మక 'రుక్మిణి దేవి అరుండేల్ అవార్డు 2025'తో సత్కరించింది. తన కళాత్మక విజయాలతో పాటు, డాక్టర్ మైథిలి ఐఐటీ బొంబాయి నుంచి పిహెచ్.డి. పట్టా పొందారు. హైదరాబాదులోని గీతంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఆమె రచయిత్రి కూడా. పరిశోధన, బోధన, సృజనాత్మక అభ్యాసం ద్వారా నృత్యం, నాటకం, సాంస్కృతిక అధ్యయన రంగాలను ఆమె రచనలు ముందుకు తీసుకువెళ్తున్నాయి.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్-ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు డాక్టర్ మైథిలి నియామకంపై హర్షం వెలిబుచ్చారు. ఇది విశ్వవిద్యాలయానికి, దాని విద్యా సమాజానికి (అకడమిక్ కమ్యూనిటీ) గర్వకారణమని వారు అభివర్ణించారు

## ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థుల భాద్యత మాది

- నూతన పాలకవర్గ ప్రోత్సాహం అభినందనీయం
- ప్రాధమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభా రాణి , నిరంజన్ రెడ్డి



**చౌటుప్పల్, జూన్ 10 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలోని క్రమం తప్పకుండా రోజూ బడి బాట కార్యక్రమం నిర్వహించటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ముప్పై సంవత్సరాలుగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులని చేర్పించాలని ఇంతగా ప్రజాప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు గడప గడపనా తిరగడం చూసి తల్లిదండ్రులు ప్రభుత్వ విద్య పట్ల విశ్వసాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కూడా తోడై గడప గడపా తిరగడం విశేషం ఈ కార్యక్రమంలో లో సర్పంచ్ పులనాగారి నాగేశ్వరి అశ్విన్ కుమార్, వార్డు సభ్యులు ఎర్ర సువర్ణ అంజయ్య, బద్దం సుధాకర్ రెడ్డి, ఎర్ర పూజా పరమేష్, ఉపాధ్యాయులు, ఉమాదేవి, శ్రీదేవి, సురేష్, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, కారోబార్ దానయ్య, గ్రామ పెద్దలు రోషణగారి మల్లయ్య, చీర్క రంగారెడ్డి, బకనగారి బుచ్చయ్య, ఎర్ర యాదయ్య, కామిశెట్టి అభిలాష్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో గుగులోత్ యువరాజు'కు మైనింగ్ సీటు

**టేకులపల్లి, జూన్ 10 (తెలంగాణ వాణి)**



మండల కేంద్రానికి చెందిన విద్యార్థి గుగులోత్ యువరాజు పాలిసెట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మణుగూరులోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజీలో డిప్లమా మైనింగ్ ఇంజనీరింగ్ సీటు సాధించారు.మండలంలోని బి కాలనీ తండకు చెందిన సిపిఐ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్ కుమారుడైన యువరాజు,ఇటీవల టేకులపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేశారు.అనంతరం రాసిన 2026 తెలంగాణ పాలిసెట్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి,ప్రతిష్టాత్మక మణుగూరు ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీలో మైనింగ్ ఇంజనీరింగ్ సీటును కైవసం చేసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ,కష్టపడి మైనింగ్ ఇంజనీరింగ్ సీటు సాధించడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు రామ్ చందర్-లక్ష్మి(కుటుంబ సభ్యులు)తీవ్ర సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు.తమ కుమారుడు మైనింగ్ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వ కాలేజీలో సీటు సాధించి మండలానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థి యువరాజును మండల ప్రముఖులు,ప్రజాప్రతినిధులు,సిపిఐ నాయకులు మరియు స్థానికులు అభినందించారు

## రైతు సంక్షేమమే ధ్యేయం...సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి:తెలంగాణవాణి,జూన్ 10**
రైతు సంక్షేమమే ధ్యేయంగా,వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు. టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై జీలుగ,జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై,రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతుల ఆర్థికాభివృద్ధి,వ వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు



చేస్తోందని తెలిపారు.భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు, జనుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను వాడుకుని,ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.రైతు కుటుంబాల అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి బాట అని,రైతుల సంక్షేమం కోసం తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి అన్నపూర్ణ,ఏఈఓ లు,పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు,వైస్ చైర్మన్ కే.శ్రీనివాస్, సర్పంచులు బోడ బాలు నాయక్,చందర్ సింగ్,సుభాష్ చంద్రబోస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్,కోరం సురేందర్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లలో వేగం పెంచాలి

- వీవో భవనాల నిర్మాణాలు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- -గిరిజన ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు,జూన్10(తెలంగాణ వాణి):**
ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల భాగస్వామ్యాన్ని పెంచాలని, వీవో భవనాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.
సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య గణనీయంగా పెంచి, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీవో భవనాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రతి దశలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.జిల్లాలో అమలవుతున్న వివిధ కేటగిరీల సామాజిక భద్రతా పెన్షన్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన పెన్షన్ దరఖాస్తులను



ఎప్పటికప్పుడు పరిశీలించి అర్హులైన వారి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.జిల్లా ఇందిరా మహిళా శక్తి కేంద్రం భవనం ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిర్చి-- పసుపు ప్రాసెసింగ్ యూనిట్,ఇప్పపూల లడ్డు తయారీ యూనిట్ కార్యకలాపాలు,ఉత్పత్తుల క్రయవిక్రయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి, మార్కెట్ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్, ప్యాకేజింగ్,మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి ఆదాయాన్ని పెంచే దిశగా కృషి చేయాలని ఆదేశించారు.

## జగద్గిరి నగర్‌లో డ్రైనేజీ సమస్యలపై ప్రజల ఆందోళన

- అధికారులు స్పందించకపోతే ఆందోళనలు తప్పవు
- బీఆర్ఎస్ నాయకుడు కొలుకుల జైహింద్

**కుత్బుల్లాపూర్, జూన్ 10 (తెలంగాణ వాణి)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని బీఆర్ఎస్ నాయకుడు కొలుకుల జైహింద్ ఆరోపించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం ఆయన కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా, ధర్నాలు నిర్వహించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. మురుగునీరు తాగునీటిలో కలుస్తుండటంతో ప్రజల ఇళ్ల కుళాయిల్లో మురుగునీరు వస్తోందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేసవిలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రానున్న వర్షాకాలంలో మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్, జలమండలి అధికారులు స్పందించి సమస్యను



పరిష్కరించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, జలమండలి కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, విజయ్, శ్రీనివాస్, రాకేష్, లత, పద్మ, ఉమా, లావణ్య, కనకమ్మ తదితర బస్తీవాసులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేస్తేనే వార్డుల అభివృద్ధి సాధ్యమవుతుంది

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, జూన్ 10 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 4,5,6,14,15వ వార్డులో బుధవారం వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ముఖ్య అతిథులు గా హాజరైనారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ పావని మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక వార్డు ల సభలను నిర్వహించుకుంటున్నామని ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి కీ తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు. వార్డ్ లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి గాని తీసుకురావాలని వార్డ్ ప్రజలనుకోరారు . అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే వార్డుల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్,ఉదరి యాదయ్య, కొయ్యడ





శేఖర్ గౌడ్, ఆలే శ్రీలత చిరంజీవి, గడ్డం ఇందిరా రాజరత్నం, కో ఆప్షన్ మెంబెర్స్ , అన్ని శాఖల అధికారులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగాచెత్త విభజనపై కార్మికుడి వినూత్న ప్రదర్శన.

**హుస్నాబాద్ జూన్ 10 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 3, 5, 8, 17, 19 వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డుసభలునిర్వహించారు. ఈకార్యక్రమాలకు పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వార్డు సభల అనంతరం పట్టణంలో రోడ్ల శుభ్రత, డ్రైనేజీలపరిశుభ్రత, మొక్కల నాటకం, దోమల నివారణ స్ప్రేయింగ్, బ్లీచింగ్ చల్లడం వంటి పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతలోనూ భాగస్వాములు కావాలని సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనాల కు అందించాలని, వార్డుల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా 19వ, వార్డులో పారిశుధ్య కార్మికుడు ప్రభాకర్ చెత్త విభజనపై వినూత్న అవగాహన ప్రదర్శన నిర్వహించారు. తడి చెత్త డబ్బాను తలపై ధరించి తడి చెత్త దేవుడు ఇచ్చిన వరం అంటూ సేంద్రియ ఎరువు తయారీ ప్రయోజనాలనువివరించారు. అలాగే పొడి చెత్త, ప్రమాదకర వ్యర్థాలు, ఇతరచెత్తకోసంఉపయోగించే రంగురంగుల డబ్బాలను చేతులకు ధరించి చెత్త వర్గీకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరాన్ని కూడా వినూత్నంగా వివరించి అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు కొండ రజిత, బొలిశెట్టి రాజు, కాశబోయిన సరిత, గాదెపాక రవీందర్, బత్తుల స్వరూప,మున్సిపల్ అధికారులు, జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## మోదీ ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన తెల్లాపూర్ బీజేపీ నాయకులు

**తెల్లాపూర్: జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భారత ప్రధానిగా శ్రీ నరేంద్ర మోదీ 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే మెదక్ పార్లమెంట్ సభ్యులుగా శ్రీ మాధవనేని రఘునందన్ రావు రెండేళ్ల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా తెల్లాపూర్ 263వ డివిజన్ బీజేపీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫ్లెక్సీల ద్వారా మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రఘునందన్ రావు చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంషాబాద్ రాజు, బీజేపీ తెల్లాపూర్ అధ్యక్షులు బి. రాంబాబు గౌడ్, బీజేపీ కిసాన్ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి, బీజేపీ కౌన్సిల్ మెంబర్ సంగారెడ్డి జిల్లా ఎస్.బి.వి. ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, మెదక్ పార్లమెంట్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల కోసం రఘునందన్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీ, రఘునందన్ రావులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు.

## నేరాల నుంచి ప్రకృతి వైపు..

- గంజాయి కేసుల్లో శిక్ష పడిన వారితో వృక్షరూపణ కార్యక్రమం
- వ్యక్తిత్వ వికాసం కోసం వృక్షారోపణ కార్యక్రమం
- యువత మత్తుకు బానిస కావద్దు
- జిల్లా ఎస్పి కేకాన్ సుధీర్ రంనాథ్





**ములుగు, జూన్10(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ ఆదేశాల మేరకు నేడు ప్రత్యేక వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. గంజాయి కేసుల్లో అరెస్టై కోర్టు ద్వారా శిక్ష పొందిన నలుగురు వ్యక్తులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి వారి చేత మొక్కలు నాటించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో మార్పు సాధ్యమేనని, గత తప్పిదాలను పునరావృతం చేయకుండా సమాజానికి ఉపయోగపడే మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా, జీవితంలో సానుకూల మార్పుకు ఇది ఒక ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు సవాల్‌గా తుమ్మలవాగు పరిస్థితి

**జూలూరుపాడు, జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



మండల పరిధిలోని పడమట నర్సాపురం, బేతాళపాడు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న తుమ్మలవాగులో ప్లాస్టిక్‌తో పాటు ఇతర వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. వాగులో పేరుకుపోయిన చెత్త నుంచి వెలువడుతున్న దుర్వాసన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, రాకపోకలకు కూడా అంతరాయం కలుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై గతంలోనే తెలంగాణ వాణి దినపత్రికలో కథనం ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు, గ్రామ పాలకులు, ప్రజాప్రతినిధులు స్పందించలేదని వారు పేర్కొంటున్నారు. ఒకవైపు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోవడాన్ని నిర్లక్ష్యం చేయడం బాధాకరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకపోతే ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# వీవింగ్, స్పిన్నింగ్ మిల్లుల భూముల సర్వే.

**అంతర్గాం తహసీల్దార్ పడాల వరప్రసాదరావు**



**పెద్దపల్లి,జూన్ 10 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని టీటీఎస్ అంతర్గాం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వీవింగ్, స్పిన్నింగ్, టెక్స్టైల్ మిల్లుల భూములు క్వార్టర్స్‌కు సంబంధించి బుధవారం సర్వే నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఈ సర్వే చేపట్టారు.సర్వే కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఏడి, అంతర్గాం తహసీల్దార్ రెవెన్యూ అధికారి పడాల వరప్రసాదరావు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక కార్మికులు, బర్మా కాందీశీ కుల కార్మికులు పాల్గొన్నారు. భూముల హద్దులు, క్వార్టర్స్ వివరాలను అధికారులు పరిశీలించి సర్వే ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పడాల వరప్రసాదరావు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పరిధిలో స్థానిక కార్మికులు, బర్మా కాందీశీ వీవింగ్, స్పిన్నింగ్, టెక్స్టైల్ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత అంశాలపై ప్రభుత్వం త్వరలోనే తగిన నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పడాల వరప్రసాదరావు, సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, ఉప సర్పంచ్ ఉషారాణి, పాలకవర్గ సభ్యులు, జీపీఓ జిల్లా అధ్యక్షుడు మర్రి శంకర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక బర్మా కాందీశీ కార్మికులు పాల్గొన్నారు.

# పరీక్షలు పూర్తయ్యాకే మేడిగడ్డ పునరుద్ధరణ పనులు ప్రారంభం



**మహాదేవపూర్, జూన్ 10 (తెలంగాణ వాణి):**
మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అన్ని సాంకేతిక పరీక్షలు పూర్తయిన అనంతరమే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న పరీక్షల పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, సీడబ్ల్యూసీ, ఎన్‌డీఎస్ఏ వంటి సంస్థల ఆధ్వర్యంలో బ్యారేజీల లోపాలపై సమగ్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల నివేదికల ఆధారంగా రీ-డిజైన్ రూపొందించి, సంబంధిత అనుమతులు పొందిన తర్వాత నవంబర్ డిసెంబర్ నెలల్లో మరమ్మతు పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 2027 ఎండాకాలం నాటికి పనులు పూర్తి చేసి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఆర్డీఓ రవీందర్, ఇరిగేషన్ ఎస్ఈ దస్తగిరి, ఈఈ రమేష్, కన్సల్టెంట్ ఈఈ యాదగిరి, గ్రంథాలయ చైర్మన్ రాజబాబు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ సురేందర్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ, జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దేవరకొండ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, రెండో విడత లబ్ధిదారుల ఎంపికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలు నా3 జాబితాలో ఉన్నా వారి అర్హతలను పరిశీలించి నా1 జాబితాలోకి మార్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గుడిసెలు, మిద్దెల్లో నివసిస్తున్న పేదలకు ప్రాధాన్యత ఇస్తూ శాశ్వత గృహాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గంలో ఉన్న 226 గుడిసెల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మొదటి విడతలో బిల్లులు విడుదల కాని అర్హుల సమస్యలను పరిష్కరించి త్వరగా నిధులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ సభ్యుల దరఖాస్తులపై తప్పుడు ప్రచారం



**రామకృష్ణాపూర్, జూన్ 10 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి పురపాలక సంఘంలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు సంబంధించి కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. మే 31 నుంచి జూన్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించగా మొత్తం 10 దరఖాస్తులు అందినట్లు చెప్పారు. రంగ రాజు దరఖాస్తు గడువు ముగిసిన తర్వాత జూన్ 9న స్వీకరించినట్లు వచ్చిన కథనాలు నిజం కాదని, ఆయన జూన్ 5వ తేదీననే దరఖాస్తు సమర్పించారని స్పష్టం చేశారు. వాస్తవాలను నిర్ధారించుకుని మాత్రమే వార్తలు ప్రచురించాలని మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, జూన్:10(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆసుపత్రులు, ఆరోగ్య ఉప కేంద్రాలు సహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ కు దీటుగా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల్లో మంచి వైద్యం అందుతుందన్న నమ్మకం









ప్రజల్లో పెంపొందించాలని వివరించారు. ఆసుపత్రుల్లో ఏవైనా మౌలిక సదుపాయాల పనులు, వైద్య పరికరాలు అవసరం ఉన్నాయేమో అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చిన్నారులకు టీకాలు నిర్ణిత సమయానుగుణంగా అందివ్వాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పనులు త్వరితగతిన పూర్తి చేసి, వైద్యసేవలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, వైద్యాధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, డిసిఎహ్ఎస్ కాశీనాథ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో జర్మన్ శిక్షణా కేంద్రం ప్రారంభించిన:మంత్రి వివేక్

**మందమర్రి, జూన్ 10: (తెలంగాణ వాణి విలేకరి)**
తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలను విస్తరించాలనే లక్ష్యంతో మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో బుధవా రం ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి.వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), ఉపాధి, శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉపాధి అవకా శాలను అందిపుచ్చు కోవాలంటే విదేశీ భాషలపై పట్టు సాధించడం అత్యంత అవసరమని అన్నారు. ముఖ్యంగా జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో నైపుణ్యం కలిగిన యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ యువత అవకాశాలను సద్విని యోగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. “టామ్ కామ్” ద్వారా భాషా శిక్షణతో పాటు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వం, విదేశీ ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్ల డించారు.జర్మన్ భాషా శిక్షణ కేంద్రం యువతకు ప్రపంచ స్థాయి అవకాశాల ద్వారాలు తెరుస్తుందని, విదేశీ ఉపాధి సాధనలో ఇది కీలక వేదికగా నిలు స్తుందని మంత్రి అభి ప్రాయపడ్డారు. తెలంగాణ యువత ప్రతిభ, సామ ర్థ్యాలపై పూర్తి నమ్మకం ఉందని పేర్కొంటూ, ఈ శిక్షణా అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర యువత కు ఉపాధి, నైపుణ్యాభి వృద్ధి రంగాల్లో మరింత ప్రోత్సాహాన్ని అందించడం లో ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిఎం రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తహసిల్దార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూన్ 10 (తెలంగాణ వాణి విలేఖరి):**
శేరిలింగంపల్లి జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మియాపూర్ బహిరంగ సభలో జర్నలిస్టుల గృహ సమస్యలను ప్రస్తావించడంతో పాటు భూ కేటాయింపు కోసం ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయడాన్ని అభినందించారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో చందానగర్‌లో ఇప్పటికే కేటాయించిన ఒక ఎకరం స్థలంతో పాటు పక్కనే ఉన్న మరో ఎకరం ప్రభుత్వ భూమిని కూడా కేటాయించేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, జర్నలిస్టుల సొంతింటి కల నెరవేర్చేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే కేటాయించిన స్థలానికి సర్వే నిర్వహించాలని తహసీల్దార్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అదనంగా మరో ఎకరం భూమి కేటాయింపుపై కూడా ప్రభుత్వంతో చర్చిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 12 ఏళ్ళ సూపరి పాలనపై ప్రత్యేక పూజలు

**ధర్మారం: జూన్ 10 (తెలంగాణ వాణి )**
కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ధర్మారం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తీగుళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మోడీ ప్రభుత్వ పాలనలో దేశం సాధించిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శిలు దేవి రాజలింగు, గోనె సాయికృష్ణ, సీనియర్ నాయకులు మేడ వేణి



శ్రీనివాస్, నాడెం మల్లేశం, మల్యాల వెంకటేశం, గుండేటి శ్రీనివాస్, పిట్టల స్వరూప రాణి పాల్గొన్నారు.

# ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు, క్రీడా కేంద్రాలు

**పటాన్ చెరు ఎమ్మెల్యే, ఉమ్మడి మెదక్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, జూన్ 10, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్రీడాకారుల కోసం కోచింగ్ కేంద్రాలు, క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి క్రికెట్ క్లబ్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్ చెరు ఎమ్మెల్యే, అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒలంపిక్ డే సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అతి త్వరలో ఒలింపిక్ రన్, మొక్కలు నాటడం, సైకిల్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొం దించేలా క్షేత్రస్థాయి నుండి క్రీడా పోటీలు, కోచింగ్ సెంటర్లు



ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి కోసం ఐదు మినీ స్టేడియాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మైత్రి మైదానం వేదికగా ఏడాది పొడవునా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపా ధ్యక్షులు రఘునందన్ రెడ్డి, ఎల్లయ్య, హరికిషన్, బుచ్చిరెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా అభివృద్ధికి సహకరించాలి

**నూతన ఎఫ్.ఏ.సీ డీఈఓ యాదయ్య ని కోరిన ఎంఈఎఫ్ జిల్లా కమిటీ**

**వనపర్తి , జూన్ 10, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
వనపర్తి జిల్లా నూతన ఎఫ్.ఏ.సీ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) యాదయ్యని బుధవారం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎం.ఈ.ఎఫ్.) వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎ.ఐ.ఎం.ఈ.ఎఫ్. ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో విద్యా ప్రమాణాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, పాఠశాలలపై క్రమబద్ధమైన తనిఖీలు నిర్వహిస్తూ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని నూతన ఎఫ్.ఏ.సీ డీఈఓ యాదయ్యని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.టి.ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. అమర్‌నాథ్, ఎం.ఈ.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు బొరెల్లి వెంకటయ్య,



జిల్లా ప్రధాన కార్యదర్శి, టి. శివన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఇంటెన్సివ్ పునర్విమర్శకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి

**ఎమ్మార్వో ప్రేమ్ కుమార్**

**ఎల్లారెడ్డి, జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రత్యేక ఇంటెన్సివ్ పునర్విమర్శ కార్యక్రమానికి ప్రతి పౌరుడు సహకరించాలని ఎమ్మార్వో ప్రేమ్ కుమార్ కోరారు. బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మార్వో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నుంచి ప్రత్యేక ఇంటెన్సివ్ పునర్విమర్శ కార్యక్రమం ప్రారంభం కానుం దని తెలిపారు. ఇప్పటివరకు 84 శాతం మ్యాపింగ్ పూర్తయి ందని, మిగిలిన 16 శాతం మ్యాపింగ్‌ను పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ప్రతి పార్టీ ఒక బీఎల్ఏ (బూత్ లెవెల్ ఏజెంట్)ను నియమించాలని సూచించారు. పునర్విమర్శ ప్రక్రియలో ఏవైనా సమస్యలు లేదా తప్పులు గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మవద్దని, ఎవరి ఓటు కూడా తొలగించబడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు పోలీసుల ప్రత్యేక తనిఖీలు



**రామకృష్ణాపూర్, జూన్ 10 (తెలంగాణ వాణి):**
పట్టణ పరిధిలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ముందస్తు సమాచారం ఆధారంగా అనుమానితుల ఇళ్లలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. గంజాయి సేవించడం, విక్రయించడం వంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీధర్ హెచ్చరించారు. గంజాయి రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ బృందం నిరంతరం నిఘా ఉంచుతోందని తెలిపారు. గంజాయి సంబంధిత సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన సదస్సు



**మంచిర్యాల, జూన్ 10 (తెలంగాణ వాణి):**
లక్షెట్టిపేట మండలంలోని ఉత్కూర్ రైతు వేదికలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసిల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ గడియారం శ్రీహరి పాల్గొని బీఎల్ఓలు, బీఎల్ఏలు, సూపర్వైజర్లకు రివిజన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి వెళ్లి వంద శాతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, ఎన్నికల సీనియర్ సహాయకులు సంజీవ్, నవీత్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యం.. ప్రజలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే

టేకులపల్లి : ప్రజా - పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఆర్సిపేట గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ అనేది పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, పరిశుభ్రత కోసం అత్యంత ముఖ్యమైన అంశమని అన్నారు. పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాటించాలన్నారు. ‘

## భారతీయ సంస్కృతి ప్రతిబించేంది పేరిణి నృత్యం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల:జూన్ 10 (తెలంగాణ వాణి)**
భారతీయ సనాతన సంస్కృతి, సంప్రదా యాన్ని ప్రతిబించేంది పేరిణి నృత్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. వేసవి సెలవుల సందర్భంగా మెట్ పల్లి పట్టణ మీనాక్షి కళానిలయంలో పేరని నృత్యం శిక్షణ ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేరని నృత్యం పురాతనమైన శాస్త్రీయ నృత్యం, మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇది మన భారతీయ ప్రాచీన సంస్కృతిలో భాగమని దీన్ని కొనసాగించడం నేటి సమాజా నికి అవసరమని అన్నారు. ఈ సందర్భంగా శిక్షకురాలు శ్రీవాణి కి జువ్వాడి కృష్ణరావు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ, రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం రావాలి ఎమ్మెల్యే



**టేకులపల్లి, జూన్10 (తెలంగాణ వాణి)**
ప్రజా-పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఆర్సి పేట గ్రామ పంచాయతీ నందు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆర్సి పేట సర్పంచ్ సువర్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ, ఘన వ్యర్థాల నిర్వహణ అనేది పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం మరియు పరిశుభ్రత కోసం అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. పరిశుభ్రమైన గ్రామాలు,పట్టణాలు మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు."చెత్తను సక్రమంగా నిర్వహిద్దాం--పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే భావనతో అందరూ ముందుకు రావాలన్నారు.ఇదే వేదికపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టేకులపల్లి (బోడు)ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు,ప్రతి పౌరుడి బాధ్యత అని,నియమాలను పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించి,సురక్షిత సమాజాన్ని నిర్మించగలమని అన్నారు.ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతులకి పెద్ద పీట వేస్తున్నామని,అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం అమలు చేస్తూ,ముఖ్యంగా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ వేదికగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని శాఖల అధికారులు హాజరై,వారి వారి శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వివరించారు. ఈ గ్రామ సభలో ఆర్సి పేట సర్పంచ్ సువర్ణతో పాటు మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, కోరం సురేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, ఇతర సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భూటాన్‌లో భారత జెండా ఎగరేసిన జహీరాబాద్ విద్యార్థిని

**అంతర్జాతీయ అత్యాపత్య పోటీల్లో 'బిందూ'కు గోల్డ్ మెడల్!**

**జహీరాబాద్/టౌన్: జూన్10(తెలంగాణ వాణి ప్రతినిధి)**




జహీరాబాద్ మండల పరిధిలోని టీజీఆర్ఎస్ అండ్ జేసీ హోతి -కె గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థిని నెహావత్ బిందూ అంతర్జాతీయ వేదికపై సరికొత్త రికార్డు సృష్టించింది. భూటాన్‌లో ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏషియన్ ఛాంపియన్‌షిప్ అత్యాపత్య పోటీల్లో ఆమె భారత జట్టు తరపున ఆడింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 15 దేశాలు పోటీపడిన ఈ టోర్నమెంట్‌లో బిందూ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి, బంగారు పతకం (గోల్డ్ మెడల్) సాధించింది.ప్రస్తుతం ఈ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బిందూ.. చదువుతో పాటు ఆటల్లోనూ రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మరియు దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది. అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన మన జిల్లా అమ్మాయి విజయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. సురేఖ విద్యార్థిని బిందూను అభినందించారు. బిందూ సాధించిన ఈ విజయం ఎంతోమంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పీఈటీ లక్ష్మీ ప్రసన్న, అధ్యాపకులు గంధం, నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి,రవళిక, స్వప్నా మరియు కళాశాల సిబ్బంది పాల్గొని బిందూకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థుల ఎంపిక




**ధర్మారం: జూన్ 10 (తెలంగాణ వాణి )**
ధర్మారం ఆదర్శ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి టి శ్రవణ్ తేజ,ఎన్ ఇందిరా ప్రియదర్శిని, టి ఆదిత్య, ఎం వైష్ణవి, సిహెచ్ అశ్వతేజ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. వీరు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం విద్య అవసరాల కొరకు 12 వేల రూపాయల ఉపకర వేతనం పొందడానికి జాతీయ స్థాయిలో ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. మండల స్థాయిలో ఈ పాఠశాల నుండి ఒకే సంవత్సరంలో ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం జిల్లాలో రెండో స్థానం పొందడం హర్షనీయమన్నారు. వీరికి పాఠశాలలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

- **జిల్లా కలెక్టర్‌కు 'టీఎస్జేయూ' వినతి**
- **నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**
- **రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ నేతృత్వంలో కలెక్టర్‌తో భేటీ**

**నిర్మల్:జూన్ 10 (తెలంగాణ వాణి)**
జిల్లాలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రజా సమస్యలపై వార్తా కథనాలు రాస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం పెద్దపీట వేయాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియ న్ రాష్ట్ర కమిటీ కోరింది. బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను టీఎస్జేయూ రాష్ట్ర,జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. పురుషోత్తం నరగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ఒక సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలి స్టుల పిల్లలకు స్థానిక కార్పొరే ట్,ప్రైవేట్ పాఠశాలల ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించే లా



యాజమాన్యాలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరా రు.దీనిపై కలెక్టర్ సానుకూలం గా స్పందించారు.

**నిర్మల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక:**
అంతకుముందు,నిర్మల్ జిల్లా టీఎస్జేయూ గత కార్యవర్గ కాలపరిమితి ముగియడంతో రాష్ట్ర కమిటీ పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సిరిగే రమేష్,ఉపాధ్యక్షుడిగా గోగుర్ల సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాహుల్ గౌడ్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన నిర్మల్ జిల్లా బాధ్యు లకు రాష్ట్ర అధ్యక్షులు పురు షోత్తం నరగౌని,ప్రధాన కార్య దర్శి తోకల అనిల్ కుమార్ శాలువాలు కప్పి,పుష్పగు చ్ఛాలు అందించి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షుడు సిరిగే రమేష్ మాట్లాడుతూ,తనపై నమ్మ కంతో ఈ బాధ్యతను అప్పగిం చిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞ తలు తెలిపారు.నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్న లిస్టుల హక్కుల సాధన కోసం,వారి కుటుంబాల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం అహర్నిశలు పనిచేస్తుందని,యూనియన్ జెండాను జిల్లాలో మరింత బలంగా ముందుకు తీసుకెళ్తా మని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియ న్ రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నేతలు, వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయికోడు పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలకు ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల స్వీకారణ

**సంగారెడ్డి/రాయికోడ్ :10(తెలంగాణ వాణి ప్రతినిధి )**
రాయికోడ్ మండలంలో కొత్తగా మంజూరైన ఎంపీపీఎస్ రాయికోడు పాఠశాలల ప్రీ-ప్రైమరీ తరగతుల కోసం ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మండల విద్యాశాఖాధికారి నర్సిములు తెలిపారు. అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువు లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. గ్రామం, పరిధిలోని స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనుండగా, అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. ఎంపికైన ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నెలకు రూ.8,000, ఆయాలకు రూ.6,000 గౌరవ వేతనం అందజేయనున్నారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా విడుదల ప్రక్రియలు జూన్ 9 నుంచి జూన్ 16 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఎంఈఓ కార్యాలయంలో పూర్తి వివరాలు తెలుసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, గ్రామపంచాయతీ వద్ద నోటీస్ బోర్డును ఉంచడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు



శ్రీనివాస్, సిఆర్పి రాజు,పంచాయత్ కార్యదర్శి శివశంకర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ తాగునీటి అవసరాల పరిష్కారానికి రూ.70 కోట్లతో భారీ ప్రాజెక్టుకు కౌన్సిల్ ఆమోదం




**హుస్నాబాద్ జూన్ 10 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణ ప్రజలకు భవిష్యత్‌లో మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టనున్న వాటర్ సప్లై సోర్స్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ కు రూ.70 కోట్ల అంచనాల తోప్రతిపాదనను హుస్నాబాద్ పురపాలక సంఘ పాలక వర్గం ఏకగ్రీవం గా ఆమోదించింది.పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి వనరులను అభివృద్ధి చేయడం, నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని సమావేశంలో వివరించారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు కానున్న ఈ ప్రాజెక్టు హుస్నాబాద్ పట్టణ అభివృద్ధిలోఒకమైలురాయిగా నిలవనుంది. ప్రాజెక్టు అమలులోకి వస్తే పట్టణ ప్రజలకుదీర్ఘకాలికంగా నాణ్యమైన తాగునీటి సరఫరా అందుబాటులోకి రావడంతో పాటు భవిష్యత్ నీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.
ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ రవీందర్ , కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పురపాలక కమిషనర్ టి. మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నూతన గ్రామ కార్యదర్శికి ఘన సన్మానం

**జహీరాబాద్/ ఝరాసంగం: జూన్ 10(తెలంగాణ వాణి ప్రతినిధి)**
కమల్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పాటేల్ ఆధ్వర్యంలో నూతనంగా బదిలీపై కమల్ పల్లి గ్రామ పంచాయతీ కి వచ్చి బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి సంగమేశ్వర్ కి ఘన స్వాగతం పలుకుతూ శాలువుతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మారుతీ రావు పాటిల్, యువ నాయకులు దన్నారం సంజీవులు, వాడ మెంబర్ రాజారావు, బండారి మల్లేష్, మరియు అలిగే రాజు, బొడ్డు శంకర్, ముక్తార్, వసంత్, రాజు, బత్తిని కిష్టయ్య, మహేష్, సంగమేష్, విట్టల్, రిపోర్టర్ నగేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఏన్కూరు : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏన్కూరు మండలంలోని నూకాలంపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులకు రోడ్డు భద్రత పై కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, ఐపీఎస్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనల పాటింపు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, అతివేగాన్ని నివారించడం వంటి అంశాల పై ప్రజలకు సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అనంతరం ఏసీపీ వసుంధర యాదవ్ ఏన్కూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సీసీటీఎన్ఎస్ (జజుచీూ) పనితీరును సమీక్షించారు. రికార్డులు, ఆన్‌లైన్ ఎంట్రీలు, పెండింగ్ పనులను పరిశీలించి స్టేషన్ రైటర్లు, సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేశారు. రికార్డుల నవీకరణ, డేటా ఖచ్చితత్వం, పెండింగ్ పనుల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఖమ్మం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఆమె తెలిపారు.

## కరీంనగర్‌లో విడియమ్ "జాయ్ ఆఫ్ విన్నింగ్" ప్రమోషన్ ప్రారంభం

**రూ.2,500 కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతులు**

**కరీంనగర్:జూన్ 10 (తెలంగాణ వాణి)**
ప్రముఖ కిచెన్ ఉపకరణాల బ్రాండ్ విడియమ్ అంజయ్య మల్యాల హోమ్ వరల్డ్ భాగస్వామ్యంతో "జాయ్ ఆఫ్ విన్నింగ్"వినియోగదారుల ప్రమోషన్‌ను కరీంనగర్‌లో ప్రారంభించింది.ఈ ప్రమోషన్‌లో భాగంగా రూ.2,500 లేదా అంతకంటే ఎక్కువ విలువైన విడియమ్ ఉత్ప త్తులను కొనుగోలు చేసే వినియోగదారులకు స్క్రాచ్ కార్డు ద్వారా ఖచ్చితమైన బహుమతులు అందించను న్నారు.మిక్సర్ గ్రైండర్లు, ఎలక్ట్రిక్ కెటిల్స్,వాటర్ బాటిల్స్,కాస్ట్ ఐరన్ దోసె పెనాలు,నగదు డిస్కౌంట్లు వంటి బహుమతులు ఇందులో ఉన్నాయి.ఈ ఆఫర్ జూన్ 10,2026 నుండి ఆగస్టు 15,2026 వరకు అమల్లో ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ




కార్యక్రమంలో విడియమ్ నేషనల్ సేల్స్ మేనేజర్ సంతోష్ కుమార్,రీజినల్ మేనేజర్ సోమ వెంకటేష్, అంజయ్య మల్యాల హోమ్ వరల్డ్ అధినేత మల్యాల దిలీప్,ఏరియా సేల్స్ మేనేజర్ తాటి శ్రీనివాస్,ఏరియా సేల్స్ ఎగ్జిక్యూటివ్ కొత్తకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ అనుమానస్పద మృతిపై సమగ్ర విచారణ చేసి బాధ్యులను శిక్షించాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల:జూన్ 10 (తెలంగాణ వాణి)**
కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాజేష్ తనయుడు రాహుల్ అనుమానస్పద మరణంపై సమగ్ర విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు సంబంధిత శాఖ పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు.ఇటీవల హైదరాబాద్ లో అనుమాన స్పద స్థితిలో కనిపించకుండ పోయిన కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన రాహుల్ కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు కలిసి ఓదార్చారు. అక్కడి నుండే పోలీస్ ఉన్నత అధికారుల తో ఫోన్ ద్వారా మాట్లాడి రాహుల్ మృతికి కారకులైన వారి ఆచూకీ తెలుసు



కోవాలని కోరారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజి రెడ్డి,స్థానిక సర్పంచ్ డి.రామ కృష్ణ.శశిధర్ రెడ్డి,కరిపెల్లి అజయ్,గోపు సందయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుదాం

- **మహిళామణులకు ఇందిరమ్మ చీరల పంపిణి**
- **కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**కోరుట్ల:జూన్ 10 (తెలంగాణ వాణి)**
కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుదామని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు.కోరుట్ల పట్టణ 4,8,28 వార్డుల్లో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వార్డు సభలు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ వార్డు సభలు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరై లబ్ధిదారులకు ఇంది రమ్మ చీరను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.పర్యావరణ వ్యవస్థను వృక్ష జాలాన్ని జంతుజాలాన్ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ కాలుష్య వ్యర్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి నుండి వెలువడే తడి పొడి హానికారా చెత్తగా వేరు చేసి ఇంటి ముందుకొస్తున్న మున్సిపల్ వాహనాలకు అందించి పట్టణాన్ని పరిశుభ్ర మైన పట్టణంగా తీర్చిదిద్దు కుందామన్నారు.కోరుట్ల పట్టణాన్ని రాష్ట్రంలోనే అన్ని అగ్రగామిగా ఆదర్శ పట్టణం గా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మన నిర్లక్ష్యం కారణంగా తాగే నీరు పీల్చేగాలి తినే తిండి పూర్తిగా కలుషితం అవుతున్నాయని వాటిని కలుషితం కాకుండా చూడాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింద న్నారు.ఇంకా ఎవరైనా ఇందిర మ్మ చీరరాణి అర్హులు ఉంటే వారందరికీ కూడా త్వరలోనే అందజేస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.మహిళలు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం



అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిపు చ్చుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో 4వ వార్డు కౌన్సిలర్ తెడ్డు శ్రీజ విజయ్, 28వ వార్డు కౌన్సిలర్ కొక్కెర వెంకటేష్,8వ వార్డు కౌన్సిలర్ తోట గంగాధర్,స్థానిక నాయ కులు ఖయ్యూం,శ్రావిన్,ప్రేమ్, చంద్రప్రకాష్,మున్సిపల్ ఆర్పిలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతి పెద్ద కుటుంబం

- 39 మంది భార్యలు,94 మంది పిల్లలు
- ఒకే ఇంట్లో 200 మంది
- భారత్‌లోని ఈ విచిత్ర కుటుంబం కథ తెలుసు కోవాల్సిందే

**మిజోరాం: జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నేటి ఆధునిక కాలంలో భార్యాభర్తలు,ఇద్దరు పిల్లలు ఉంటేనే సంసారం సాగించడం కష్టంగా మారుతోంది. పండుగలకు నలుగురు బంధువులు వస్తేనే ఇల్లు నిండిపోతుంది. కానీ మన దేశంలోని ఒక చిన్న గ్రామంలో మాత్రం ఒక అసాధారణ ఫ్యామిలీ ఉమ్మడి కుటుంబం అనే భావనకే కొత్త అర్థం చెప్పింది. ప్రపంచంలోనే అతిపెద్ద కుటుంబంగా గుర్తింపు పొందిన ఈ మిజోరాం ఫ్యామిలీ కథ వింటే ఎవరైనా సరే ముక్కున వేలేసుకోవాల్సిందే. మిజోరంలోని బక్తావంగ్ గ్రామానికి చెందిన జియోనా చానా ఈ మహా సామ్రాజ్యానికి అధిపతి. జూన్ 2021లో తన 76వ ఏట కన్నుమూసిన జియోనా, తన 17వ ఏట మొదటి వివాహం చేసుకున్నారు.ఆ తర్వాత ఆయన ఏకంగా 39 సార్లు వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. ఈ దంపతులకు 94 మంది పిల్లలు,14 మంది కోడళ్లు,33 మందికి పైగా మనవళ్లు,మనవరాళ్లు ఉన్నారు.ఆయన బతికున్న కాలంలో ఈ కుటుంబంలో ఏకంగా 160 నుండి 200 మందికి పైగా సభ్యులు ఒకే పచ్చని సంసారంగా కలిసి జీవించేవారు.

**మిజోరాం కొండల్లో 100 గదుల ప్యాలెస్**

ఈ భారీ కుటుంబం అంతా కలిసి మిజోరాం కొండల మధ్య ఉన్న ఒకే ఒక భారీ నివాసంలో ఉంటుంది.దీనికి చువాన్ థార్ రన్ అని పేరు పెట్టారు.నాలుగు అంతస్తుల తో గులాబీ-ఊదా రంగులో మెరిసిపోయే ఈ మహా సౌధంలో సుమారు 100 గదులు ఉన్నాయి.ఇది కేవలం ఇల్లు మాత్రమే కాదు,ఒక చిన్న గ్రామం లాంటిది.ఇంత పెద్ద ఇల్లు సజావుగా సాగడా నికి ఒక పక్కా మిలిటరీ క్రమశిక్షణ ఉంటుంది. జియోనా మొదటి భార్య ఇంటి పనులను పర్యవేక్షిస్తూ, మిగతా భార్యలు,కోడళ్లకు రోజువారీ బాధ్యతలను కేటా యించేవారు.

**ఒక రోజు వంటకు వంద కిలోల బియ్యం**

ఈ ఇంట్లోని వంటగది పరి మాణం చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే.ఒక చిన్నపాటి క్యాటరింగ్ తరహాలో ఇక్కడ ప్రతిరోజూ భారీ కట్టెల పొయ్యి లపై పెద్ద పెద్ద అల్యూమిని యం పాత్రల్లో వంట జరుగు తుంది.ఈ కుటుంబానికి రోజుకు దాదాపు 45 నుండి 90 కిలోల బియ్యం అవస రమవుతుంది.దీనితో పాటు 40 కిలోల బంగాళాదుంపలు, 25 కిలోల కూరగాయలు,20 కిలోల పప్పుధాన్యాలు ఖర్చు వుతాయి.ఒకవేళ ఆదివారం నాన్ వెజ్ వండాలనుకుంటే కనీసం 30 నుండి 35 కోళ్లు కావాల్సిందే.భార్యలంతా షిఫ్టుల వారీగా వంట చేస్తుంటే.కూతుళ్లు,కోడళ్లు ఇల్లు శుభ్రం చేయడం,

**వడ్డించడం వంటి పనులు చూసుకుంటారు.**

**స్వయం సమృద్ధి.. ప్రపంచవ్యాప్త గుర్తింపు**

జియోనా చానా కేవలం కుటుంబ పెద్ద మాత్రమే కాదు.లాల్పా కోహ్రాన్ థార్ అనే క్రైస్తవ శాఖకు అధిపతి కూడా.ఆయన తన గ్రామంలో వ్యవసాయం,పశుపోషణ, వడ్రంగి పనుల ద్వారా సొంతంగా ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించి,కుటుం బాన్ని స్వయం సమృద్ధిగా నిలిపారు.తన పిల్లలు, మనవల కోసం సొంతంగా విద్యా సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు.ఈ అద్భు తమైన ఉమ్మడి జీవనం అంతర్జాతీయ మీడియాను సైతం ఆకర్షించింది.వీరి కథ ప్రముఖ రిప్లీస్ బిలీవ్ ఇట్ ఆర్ నాట్ పుస్తకంలో కూడా చోటు సంపాదించుకుంది. 2021లో జియోనా చనిపో యినప్పటికీ, ఈ అద్భుత కుటుంబ గాథ ఇప్పటికీ ప్రపంచాన్ని విస్మయానికి గురిచేస్తూనే ఉంది.

## గ్రామాభివృద్దే, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**తడి,పొడి చెత్తను వేరు చేయాలి పంచాయతీ కార్యదర్శి శోభన్**




**టేకులపల్లి, జూన్10 (తెలంగాణ వాణి)**

గ్రామ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారం మరియు పారిశుధ్య నిర్వహణే లక్ష్యంగా టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం(ఈరోజు)ఘనంగా గ్రామసభ నిర్వహించారు.స్థానిక నాయకులు బోడ బాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శోభన్ గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ..గ్రామాన్ని ఆదర్శంగా,ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని అంతర్గత రోడ్లు,డ్రైనేజీలు,తాగునీటి సరఫరా వంటి ప్రజా సమస్యలపై చర్చించి,వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.పరిసరాల పరిశు భ్రతతోనే అంటువ్యాధులను అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు.గ్రామసభలో వ్యర్థాల నిర్వహణ,పారిశుధ్యంపై ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ప్రజలు తమ ఇళ్ల నుంచి సేకరించే వ్యర్థాలను రోడ్లపై,ఖాళీ స్థలాలలో పడేయకుండా..తడి చెత్త,పొడి చెత్త,శానిటరీ వ్యర్థాలు మరియు ఇతర వ్యర్థాలను విడివిడిగా వర్గీకరించి,నిర్దేశిత డస్ట్‌బిన్లలో మాత్రమే వేయాలని కార్యదర్శి శోభన్ ప్రజలకు సూచించారు.స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి ఇంటి నుంచే ప్రారంభం కావాలని ఆయన కోరారు.ఈ గ్రామసభలో గ్రామ ప్రజాప్రతినిధులు,పంచాయతీ సిబ్బంది,వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## కలెక్టర్‌ను మర్యాదపూ ర్వకంగా కలిసిన హుజూరాబాద్ నూతన ఆర్డీఓ నాయక్ వాడి జల కుమారి



**కరీంనగర్:జూన్ 10 (తెలంగాణ వాణి)**

హుజూ రాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్డీఓ) బాధ్యత లు స్వీకరించిన నాయక్ వాడి జల కుమారి బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జల కుమారి కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాం క్షలు తెలిపారు.అనంతరం హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని పరిపాలనా అంశాలు,రెవెన్యూ శాఖ పనితీరు,ప్రభుత్వ కార్యక్ర మాల అమలు తదితర విషయాలపై చర్చించారు.హుజూరాబాద్ డివిజన్‌లో ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవం తంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్/కరీంనగర్: జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్య లు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడి తో 553 టీజీఎస్ ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటి వరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు,ఆస్తుల





యజమానులు,ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడు తోందన్నారు.అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించ డంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.1 0,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకో గలిగారని పేర్కొన్నారు. మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు,పిల్లల విద్య, ఆరోగ్యం,స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపా యి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహద పడుతుందని అన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటా యించబడినట్లు మంత్రి తెలిపారు.ఇందులో కరీంనగర్ జిల్లాకు 16,రాజన్న సిరిసిల్ల జిల్లాకు 12,పెద్దపల్లి జిల్లాకు 15,జగిత్యాల జిల్లాకు 18 బస్సులు కేటాయించామని చెప్పారు.దీంతో ఆయా జిల్లా ల్లో బస్సుల కొరత తగ్గి ప్రయా ణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్ద డం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం.మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## అధికారులు సమన్వ యంతో పని చేయాలి

- క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలి
- మండలాల వారీగా పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం

**కరీంనగర్ జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అన్ని శాఖల అధికారు లు సమన్వయంతో పని చే యాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.బుధవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో పట్టు పరిశ్రమ,ఉద్యా నవన,మత్స్య,పశుసంవర్ధక, వ్యవసాయ శాఖల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు,రైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు,వాటి ప్రగతి వివరాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకోవ డానికి అధికారులు తప్పని సరిగా క్షేత్రస్థాయిలో పర్యటిం చాలని సూచించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలాల వారీగా






సాగు భూముల విస్తీర్ణం,సాగవుతు న్న పంటలు,ఆయిల్ పామ్, వరి,పత్తి,మొక్కజొన్న,కూర గాయలు,పూలు,పండ్ల తోటల వివరాలు,భూముల స్వరూ పం,వర్షపాతం పరిస్థితులు, రైతు వేదికల ద్వారా అందు తున్న సేవలు,రైతులకు అనుకూల,ప్రతికూల అంశాల పై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో మండల వ్యవసాయ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ సమన్వయ బాధ్యతలు అప్పగించారు. జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమ స్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాం గం పూర్తి సహకారం అంది స్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సాంకేతి క పరిజ్ఞానం,ఆధునిక సాగు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు త్వరలో వ్యవసాయ విస్తరణ అధికారు లకు (ఏఈఓలు) ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించా లని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మిని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు పంటల మార్పిడి విధానం, ప్రత్యామ్నాయ సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, డివిజన్ మరియు మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గౌరవేల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ వేగవంతం చేయాలి

- నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు భూ కేటాయింపులు త్వరితగతిన పూర్తి చేయాలి.
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి.
- హుస్నాబాద్ నియోజక వర్గ బలోపేతంపై అధికా రులతో సమీక్ష మంత్రి పొన్నం.

**కరీంనగర్/హుస్నాబాద్:జూన్ 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, రెవెన్యూ అంశాలు, భూసేకరణ పురోగతి,ప్రభు త్వ పాఠశాలల బలోపేతం మరియు విద్యార్థుల సంఖ్య పెంపుపై రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల, డివిజనల్ స్థాయి అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ పరిధిలోని మూడు జిల్లాల్లో భూసేకరణకు అవ సరమైన నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని,రైతు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.



నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన భూ కేటాయిం పుల పురోగతిపై అధికారుల ను ఆరా తీసిన మంత్రి,టీటీడీ దేవస్థానం,ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కెట్,మహిళా బజార్ ఏర్పాటు కోసం అవసరమైన భూముల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే చౌటపల్లి పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించిన భూసేకరణ పనుల పురోగ తిపై సమీక్ష నిర్వహించి,నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశా లల బలోపేతం, విద్యార్థుల సంఖ్య పెంపుపై నియోజక వర్గంలోని అన్ని మండలాల ఎంఈఓలు,మూడు జిల్లాల డీఈఓలతో ప్రత్యేక సమావే శం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రతి గ్రామంలో విస్తృతంగా బడిబాట కార్యక్రమం నిర్వ హించాలని సూచించారు. తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ పాఠశాల ల్లో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని ప్రభుత్వ పాఠశా లల్లో చేపడుతున్న పెయిం టింగ్ పనులు,మరమ్మతు లు,మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత మేర పెంచాలనే లక్ష్యాలను నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందిం చాలని సూచించారు.

విద్యార్థులు పాఠశాలలకు ఆకర్షితులయ్యే విధంగా పరిశు భ్రమైన,ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిం చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావే శంలో ఆర్డీవో లు,డీఈవో లు,ఎమ్మార్వో లు,ఎంఈవో లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలే కాంగ్రెస్‌కు పునాదులు : ఎంపీ రఘురామిరెడ్డి

**రాబోయే ఎన్నికల్లో బిఎల్‌ఏ ల పాత్రే కీలకం : డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న**

**కొత్తగూడెం, జూన్ 10 (తెలంగాణ వాణి)**

బూత్ కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాదులని, రాబోయే ఎన్నికల్లో బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్‌ఏ) పాత్ర కీలకమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బిఎల్‌ఏల శిక్షణా శిబిరం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రఘురామిరెడ్డి బిఎల్‌ఏలకు దిశానిర్దేశం చేస్తూ ఢిల్లీలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం బూత్ స్థాయిలో గెలిస్తేనే సార్థకం అవుతుందని అన్నారు. ఒక్కో బిఎల్‌ఏ ఒక్కో సైనికుడని, ప్రతిపక్షాల కుట్రలు, దొంగ ఓట్లు, డబ్బు ప్రలోభాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరేయాలని సూచించారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ ఎస్‌ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బిఎల్‌ఏ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి తొలగింపు, అడ్రస్ మార్పులను ఫారం-6, 7, 8 ద్వారా వెంటనే చేయించాలని చెప్పారు. బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకొని బూత్‌లో 100% ఓటింగ్ జరిగేలా చూడాలని, పోలింగ్ రోజు ఏజెంట్‌గా చూపే చొరవే గెలుపును నిర్ణయిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కలవాలని, వారి ఓటు కాంగ్రెస్‌కే పడేలా చూడడం బిఎల్ ఏ ల బాధ్యత అని



అన్నారు. ఏ సమస్య వచ్చినా డీసీసీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కొత్వాల్ శీను, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, అర్జున్ రావు, అంతోటి పాల్, ఎం ప్రసాద్ బాబు, కోదుమూరి శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, నాగార్జున శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి శేఖర్, రంగారావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దెల రమేష్, అబ్జర్వర్ రాథోడ్‌తో పాటు డీసీసీ జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.




# ‘పెద్ది’కి మళ్లీ రిపేర్లు.. సెకండాఫ్‌లో కీలక మార్పులు, కొత్త వెర్షన్ సిద్ధం!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమా కంటెంట్ విషయంలో వచ్చిన విమర్శలను మేకర్స్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చిన నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని మరింత మెరుగుపరచే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురయ్యాయి. హీరోయిన్‌ను చూపించిన తీరు, కొన్ని షాట్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దర్శకుడు బుచ్చిబాబు క్షమాపణలు చెబుతూ ఆ సన్నివేశాలను తొలగించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం థియేటర్లలో ఆ మార్పులతో కూడిన వెర్షన్ ప్రదర్శితమవుతోంది. అయితే తాజా సమాచారం ప్రకారం, ‘పెద్ది’లో మార్పులు అక్కడితో ఆగలేదని తెలుస్తోంది. ముఖ్యంగా సెకండాఫ్ నిడివి, కథనం వేగంపై ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఎడిటింగ్ మార్పులు చేయాలని చిత్రబృందం నిర్ణయించినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో సెకండాఫ్‌లో వచ్చే కొన్ని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌ను తగ్గించి, వాటి స్థానంలో రామ్ చరణ్ మరియు జగపతి బాబు పాత్రల మధ్య భావోద్వేగపూరిత సన్నివేశాలను జోడించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. ఈ మార్పులతో కథ మరింత బలంగా, భావోద్వేగంగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నారట. అలాగే సినిమాలోని కొన్ని నెమ్మదిగా సాగిన భాగాలను కత్తిరించి, కథనాన్ని మరింత రేసీగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రేక్షకుల దృష్టిని నిలబెట్టేలా సెకండాఫ్‌ను మరింత గ్రిప్పింగ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎడిటింగ్ పనులు పూర్తయిన తర్వాత చిత్రానికి మళ్లీ సెన్సార్ అనుమతి తీసుకుని, కొత్త వెర్షన్‌ను థియేటర్లలో ప్రదర్శించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వీలైనంత త్వరగా, ముఖ్యంగా వచ్చే వీకెండ్‌కు ముందే ఈ అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, మిశ్రమ టాక్ వచ్చినప్పటికీ ‘పెద్ది’ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పుడు ఈ కొత్త మార్పులు సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తాయా? కలెక్షన్లపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## నాని ‘ది పారడైజ్’ మళ్లీ వాయిదా? రవితేజ ‘ఇరుముడి’ కోసమేనా!

నాచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ ‘ది పారడైజ్’ మరోసారి వాయిదా పడే దిశగా కనిపిస్తోంది. మొదట మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రం, ఆ తర్వాత ఆగస్టు 21కి వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు ఆ ఆగస్టు 21వ తేదీని మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న ‘ఇరుముడి’ సినిమా లాక్ చేసుకోవడంతో నాని సినిమా పోస్ట్‌పోన్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. సినిమాకు సంబంధించిన కొంత వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉండటమే ఈ ఆలస్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోషల్ మీడియాలో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం.. ‘ది పారడైజ్’ చిత్రం సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ప్రచారం మాత్రమేనని, దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉందని ఇండస్ట్రీ టాక్. బ్లాక్‌బస్టర్ ‘దసరా’ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ‘ది పారడైజ్’ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఎస్‌ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ పాత్రలో నటిస్తున్నాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ ‘బట్వారా 1947’.. విడుదల తేదీ ఖరారు!




బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు ‘లాహోర్ 1947’ అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా ‘బట్వారా 1947’ గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో ‘ఘాయల్’, ‘దామిని’, ‘ఘాతక్’ వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన ‘ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్’ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హాజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

# ‘వీడి అనుమానంలో మనం విడిపోయేలా ఉన్నాం’



యంగ్ హీరో రాగ్ మయూర్ నటించిన లేటెస్ట్ సైకాలాజికల్ కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ సినిమాకు విమల్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్తియాని, హిరాచంద్ దండ్ నిర్మించారు. ఈ చిత్రంలో మెరిన్ ఫిలిప్ హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా రిలీజైన టీజర్ చూస్తుంటే ప్రతి విషయానికి అనుమానపడే వ్యక్తిగా హీరో రాగ్ మయూర్ కనిపించారు. ప్రతిదాన్ని అనుమానించే హీరో పెళ్లి విషయంలో ఏం చేశారనే నేపథ్యంలోనే ఈ మూవీని తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో ప్రిన్స్, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, రాశి, ?అజయ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జూలై 10న థియేటర్లలో సందడి చేయనుంది.





## నాగ చైతన్య సూపర్ హిట్ థ్రిల్లర్ సిరీస్‌పై క్రేజీ బజ్..

### ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ జత కట్టిన క్రేజీ కాంబో

అక్కినేని యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఒకవైపు భారీ థ్రిల్లర్ మూవీ ‘వృష కర్మ’లో నటిస్తూనే, మరోవైపు తన కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఓటీటీ సిరీస్ ‘దూత’ రెండో సీజన్ కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రారంభమైన ‘దూత 2’పై రోజురోజుకు ఆసక్తికరమైన వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. దర్శకుడు విక్రమ్ కె కుమార్ తెరకెక్కించిన ‘దూత’ తొలి సీజన్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణను సొంతం చేసుకుంది. హారర్, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలయికతో రూపొందిన ఈ సిరీస్ ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, నాగ చైతన్యకు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు రెండో సీజన్ మరింత భారీ స్థాయిలో తెరకెక్కనున్నట్లు సమాచారం. తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న వార్తల ప్రకారం, ప్రముఖ నటి భూమిక చావ్లా ‘దూత 2’లో కీలక పాత్ర పోషించనున్నారట. ఈ విషయంపై అధికారిక ప్రకటన రానప్పటికీ, భూమిక పాత్ర కథలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, నాగ చైతన్య-భూమిక కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది. ఇప్పటికే 2018లో వచ్చిన ‘సవ్యసాచి’ చిత్రంలో నాగ చైతన్యతో కలిసి నటించిన భూమిక, ఇప్పుడు ‘దూత 2’లో మరో ఆసక్తికరమైన పాత్రలో కనిపించబోతున్నారని టాక్. ఆమె పాత్ర కథనంలో కీలక మలుపులకు కారణమవుతుందని కూడా సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి సీజన్‌లో ప్రింట్ మీడియా, వార్తాపత్రికల నేపథ్యంలో సాగే భయానక మిస్టరీని దర్శకుడు విక్రమ్ కె కుమార్ అద్భుతంగా చూపించారు. జరగబోయే ఘటనలను ముందుగానే చెప్పే వార్తాపత్రికల కాన్సెప్ట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో సీజన్‌లో పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి దర్శకుడు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీ, డిజిటల్ ప్రపంచం లేదా మరొక వినూత్నమైన అంశాన్ని కథలో భాగం చేయనున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే మేకర్స్ మాత్రం కథకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. ఇక ఈ సిరీస్ మరో ప్రత్యేకత ఏమిటంటే, నాగ చైతన్య కేవలం హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన కెరీర్‌లో నిర్మాతగా ప్రారంభించిన తొలి ప్రాజెక్ట్ ‘దూత 2’ కావడం విశేషం. దీంతో ఈ సిరీస్‌పై చైతన్య ప్రత్యేక శ్రద్ధ పెట్టుతున్నట్లు సమాచారం.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com